بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము – బైతుల్ ఫుతూహ్ – లండన్**

దిః 09.05.2014 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

మనము ప్రత్యేకంగా ఇతరుల ముందు **"ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని"** అను నినాదమును ప్రవేశపెట్టుచుంటాము. అహ్మదియ్య ముస్లిం సంస్థ సభ్యులు ఇతరుల పట్ల వైరము, కపట రహితులని తెలుపుటకు మనమిట్లు నినదింతుము. ఇతరుల పట్ల ప్రేమానురాగము, మంచి వ్యవహారము, ఇతరుల మనోభావాలను గౌరవించవలెనని ఇస్లాం బోధించును. కనుక ఇస్లాం హింస, దౌర్జన్యముతో కూడిన మతమనుటయే తప్పని ముస్లిమేతరులకు తెలుపుటకు మనమిట్లు పిలుపునిత్తుము.

మనము ఏ మానవ సేవ చేసినను, ఇస్లాం ప్రచారము చేసినను అందుకు కారణము మనము ప్రపంచములోని ప్రతి మానవున్ని ప్రేమించుదుము. ప్రతి ఒక్కరి హృదయము నుండి ద్వేష విత్తనములను అంతము చేసి ప్రేమానురాగ వృక్షములను నాటగోరెదము. ఎందుకనగా మన యజమాని, విధేయత వహించవలసిన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకిది బోధించిరి. మన యజమాని సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రులలో ప్రపంచ సానుభూతి, ప్రేమలో తల్లడిల్లుటను చూసితిమి. ఎంతవరకు తల్లడిల్లేవారనగా వ్యాకులత చెంది, సాష్టాంగములలో ఏడ్చునట్లు మనము చూసితిమి. వైరము, కపటరహితుల కొరకు ఈ వ్యాకులతను అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ప్రళయ దినము వరకు ఒక సాక్ష్యముగా భద్రపరచెను. ముందు తరాలు వారిని విమర్శించే ముందు ఈ వ్యాకులతను గమనించవలెను. వారి జాతి కూడ వారి ఈ పవిత్ర నడవడిని అనుసరించుటకు కృషి చేయవలెను

అల్లాహ్ ఇట్లు నుడివెను. فلعلك باخع نفسك على اثارهم ان لم يؤمنوا بهذا الحديث اسفا۔
అనగా వారు ఈ విషయమును విశ్వసించనిచో నీవు వారి కొరకు తీవ్రమైన దు:ఖ కారణమున తన ప్రాణమును కోల్పోవుదువా? ఇందులో ప్రస్తావించబడిన వారు నమ్మనిదేమిటి? అన్యారాధనకు పాల్పడకుము, అల్లాహ్‌కు కుమారున్ని చేయకుమని చెప్పినప్పుడు వారు విశ్వసించరు. అన్యారాధనను క్షమించనని అల్లాహ్ చెప్పెను. కనుక ఇదే సానుభూతి, ప్రేమతో ప్రతి మానవున్ని, అన్యారాధకున్ని సన్మార్గముపై నడిపించుటకు ఆచరణాత్మక కృషితో పాటు దుఆ చేయవలెను.

"ప్రేమ అందరితో" ను అర్థము చేసుకొనుటకు అహ్మదీయులు మన యజమాని, మానవ ఉపకారితో తగు పద్ధతులు నేర్చుకొనవలెను. ఏకత్వము పట్ల మన స్వంత ప్రమాణములను మనము పరిశీలించవలెను. ప్రేమ, సానుభూతి, భావాల మరో ఉదాహరణను మనిమిట్లు చూచెదము. హింస, దౌర్జన్యము మితిమీరినప్పుడు వినాశనపు దుఆ చేసే బదులు ఓ అల్లాహ్ నా జాతికి మార్గదర్శన భాగ్యము

కలిగించుము. ఎందుకనగా నేను వారి హితం కొరకే బోధించుచున్నానని వారికి తెలియదు. ఇతర జాతులు బాధ పెట్టినప్పుడు శాపమునకు దుఆ చేయమని కోరగా అప్పుడొకసారి ఇవే చేతులు లేపిరి. శాపమునకు దుఆ చేయబడెను జాతి నాశనమైనదని ప్రజలు ఊహించిరి. కాని వారిట్లనిరి. ఓ అల్లాహ్ దోస్ జాతికి మార్గదర్శన భాగ్యమివ్వుము. కనుక ప్రేమ, సానుభూతి మనవారితోనే కాక ఇతరులతో కూడ అదే స్థాయిలో ప్రేమ, సానుభూతి వుండవలెను. ప్రపంచము వినాశనము నుండి రక్షించబడుటకు దైవ ఏకత్వ స్థాపన వ్యాకులత మాత్రమే వుండెను. నేడు కూడ ప్రపంచములో వేలాది రకాల అన్యారాధనలు వ్యాపించెను. అన్యారాధనే కాక దైవ ఉనికినే ప్రపంచపు ఒక పెద్ద భాగము నిరాకరించుచున్నది. కావున అల్లాహ్ ప్రభుత్వము, ఏకత్వమును స్థాపించుటకు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఆచరణతో మనకు బోధించినట్లు మనము నడుచుకొనవలెను. ప్రపంచము ఇష్టపడి, వివిధ ప్రాంతములలో మనల్ని కీర్తించుచున్న నినాదమును మనము కేవలము పలికి ఆనందపడకూడదు. మానవ జన్మ ఉద్దేశమును విశాల దృక్పథంలో పొందుటకు మనము ఈ నినాదమును ఎల్లప్పుడు గుర్తుంచు కొనవలెను. కనుక మన మానవ సూనుభూతిపర పనులు, ప్రేమ ప్రచారము, బహిర్గత, ఆచరణ, ద్వేషముతో దూరము, ద్వేషముతో దూరమే కాక ద్వేషమును ద్వేషించవలెను కూడ. అల్లాహ్ ప్రేమను పొందుటకు, ఏకత్వ స్థాపనకు ఏ వ్యక్తితో మనకు ద్వేషము లేదు కాని షైతాన్ కార్యముతో ద్వేషము గలదు, వుండవలెను కూడ. ప్రపంచ దృష్టిలో కీర్తించబడుటకు మాత్రమే మనము ఈ నినాదమును నినదించి, వ్యక్తపరచకూడదు. మన ఉద్దేశమును పొందుటకు కూడ నినదించవలెను. అల్లాహ్ ప్రేమను పొంది, సానుభూతి, ప్రేమ నియమములను ఆచరించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎన్నుకొనిన అదృష్టవంతులము మనం. వారు మనకు ఆ నియమములు నేర్పించి, బోధించిరి. వారు అలైహిస్సలాం ఇట్లనిరి.

మతములో రెండే సంపూర్ణ భాగములు గలవు. ఒకటి అల్లాహ్‌ను ప్రేమించుట, రెండవది మానవ జాతిని వారి కష్టమును మన కష్టముగా భావించి ప్రార్థన చేయునంతగా ప్రేమించుట.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మానవ జాతి సేవ కొరకు Humanity First పేరున గల మన సంస్థ వారికి, నిర్వహకులకు మతమును పూర్తిగా వీడి లేదా విడిపోయి సేవ చేసినచో ప్రపంచములో మరింత ప్రశంసలు పొందవచ్చునను ఆలోచన కలిగినట్లు కొంత కాలము క్రితము నేను భావించితిని. మతముతో సంబంధమున్నందుకు, జమాఅత్ నామము ఎక్కడో ఒక చోట వచ్చుచున్నందుకే మీకు ప్రాధాన్యత గలదు. అవసరానికనుగుణంగా జమాఅత్ పేరును ఉపయోగించుటలో అభ్యంతరమేమి లేదు. అల్లాహ్‌ను ఆనందపరచుటకు మానవ సేవ చేయాలను విషయము మన దృష్టిలో వుండవలెను. దాసుల హక్కులను చెల్లించమని అల్లాహ్ ఆజ్ఞాపించినందున మనము మానవ సేవ చేయవలెను. అల్లాహ్‌ను సంతోషపెట్టుటకు అల్లాహ్‌తో సంబంధము, మన ఆరాధనలను రక్షించుట అనివార్యము. లేనిచో మానవ సేవ నిష్ప్రయోజనమైనది.

ఈ విషయము ఇక్కడి వారికి అర్థమైనది. కాని మిగతా దేశములలో గల శాఖల ఉద్యోగులు, నిర్వహకులు ఒక్కరిద్దరు తప్ప అందరు అహ్మదీయులే. మీరు అల్లాహ్‌తో బంధమును పటిష్టపరచి, అల్లాహ్ అనుగ్రహమును పొందు వారగుటకు కృషి చేసినప్పుడు, తమ కార్యములను దుఆతో ప్రారంభించినప్పుడే

మీ కార్యములో శుభముండునని నేను మీకు తెలుపదలచితిని. ఇలా చేయనిదే మన తెలివితో ప్రణాళికలు రూపొందించినను శుభముండదు.

ఈ నేపథ్యంలో మాట్లాడాలని నేను ఆలోచించుచుంటిని. అందుకే దీనిని ప్రస్తావించుట ఆవశ్యమని నేడు నేను భావించితిని. ఇప్పుడు నేను **"ప్రేమించు అందరిని"** అను నినాదమును ప్రస్తావింతును. నిస్సందేహంగా మానవ సేవ, మానవ జాతితో సానుభూతి, ప్రేమను వ్యాపింపజేయుట, శత్రుత్వములను అంతమొందించుట ఒక పెద్ద పుణ్యమే. కాని ఈ నినాదమే మన జీవిత లక్ష్యమని భావించకూడదని నేను స్పష్టము చేయదలచితిని. నేను ముందే చెప్పినట్లు ఇలా చేసి సర్వం పొందినట్లు మనము భావించుట సరికాదు ఎందుకనగా ఈ నినాదము మన ఉద్దేశమును పొందుటకు ఒక భాగము మాత్రమే. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన, వారి బానిసత్వములో ఈ కాలమున దానిని పొందుటకు అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపిన గమ్యమును చేరుటకు ఇదొక అగుడు మాత్రమే. అల్లాహ్ ఏకత్వ జ్ఞానమును పొందుటయే ఆ ఉద్దేశము. అల్లాహ్ సూచించిన ఆజ్ఞలన్నిటిని పాటించుట. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉదాహరణను మన గమ్యము, లక్ష్యము చేసుకొనుట. దానిని పొందుటకు శాయశక్తులా కృషి చేయుట. ఎందుకనగా ప్రతి రకమైన గొప్ప ప్రవర్తనలు, సత్కార్యములను పొందుట దీనితోనే సాధ్యమగును.

ఒక మంచి Mottoను ఒకరు తన కొరకు నియమించుకొనినచో అది అతని కొరకు పుణ్యమే. కొన్ని Mottoలలో పోలికలుండును. అల్లాహ్ విధేయత వహించుము. సత్కార్యములలో ప్రగతి సాధించుమను Mottoలు విడదీయరానివి. ఎందుకనగా అల్లాహ్ విధేయత లేనిదే సత్కార్యములు అసాధ్యం. పుణ్యుడు కానిదే అల్లాహ్ విధేయుడు కాలేడు. ధర్మమునకు ప్రపంచము కంటే ఎక్కువ ప్రాధాన్యతనిత్తునను Motto, సత్కార్యములలో ముందుంటానను రెండింటిలో పోలిక గలదు. వీటిని విడదీయలేము. కనుక పుణ్యములన్నియు మంచివే. వీటిని అవలంభించుటకు మనము ప్రయత్నించవలెను. కాని Motto ప్రశ్న రాగానే కొందరు దీని వరకే పరిమితమగుదురు. తమ పుణ్యములను లేదా దీనినే సర్వముగా భావింతురు. ఉ॥ కొందరు మన యువకులు, పెద్దలు తమ ఆధ్యాత్మిక స్థితిని మరచిపోయిరి. కాని ప్రజలకు చూపుటకు "ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని" అను నినాదమును ఎక్కువ పలుకసాగిరి. ఇస్లాం ప్రచారము చేయుటకు, సదుద్దేశమున్నచో ఈ నినాదము మంచిదే. నేనన్నట్లు మన ఉద్దేశము ఇది మాత్రమే కాదు. మన ఉద్దేశములు చాలా విశాలమైనవి. అల్లాహ్ స్మరణను విస్మరించి మానవ సానుభూతి లాభము లేనిదే.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు వ్రాసిరి. నేనీ వ్యాసమును చదివినప్పుడు నాకొక యూదుని సంఘటన జ్ఞాపకమొచ్చెను. అతడు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుతో మాట్లాడుచు ముస్లిములైన మీతో మాకు చాలా అసూయ కలుగునని సంభాషణ మధ్యలో అనెను. అసూయకు కారణమేమిటని హజ్రత్ ఉమర్ అడిగిరి. ఈ అసూయకు కారణమేమనగా ఇస్లాంలో ప్రతి ప్రత్యేకత, విశిష్టత గలదు. ఇస్లాం, పవిత్ర ఖురాన్ ఆజ్ఞలలో లేనిది ప్రపంచములో ఏ విషయము లేదు. వ్యక్తిగత నుండి అంతర్జాతీయ స్థాయి గల ఆజ్ఞలు, సమస్యలు వాటి పరిష్కారము ఇందులో గలదు. ఇదే మాలో అసూయను కలిగించును.

ఇస్లాం ఒక విషయమును Mottoగా ఎన్నుకొనుట సమంజసము కాదని మనలోని ప్రతి ఒక్కరు

ఈ విషయమును గుర్తుంచుకొనినచో స్పష్టమగును. فاستبقوا الخيرات (అల్‌బఖరహ్:149) అనగా సత్కార్యములను అహమహమికతో ఆచరించుము. నిస్సందేహంగా ఒక మంచి Mottoనే. మతమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుట మంచిదే. పవిత్ర ఖురాన్ بل تؤثرون الحيوة الدنيا والاخرة خير و ابقى (అల్ ఆలా 17,18) అనగా వాస్తవముగా మీరు ప్రపంచ జీవితమునకు ప్రాధాన్యతనిత్తురు. నిజమునకు పరలోకము ఉత్తమమైనది. సదా వుండునది. ఈ సూక్తిలో కూడ ఈ విషయము సూచించబడెను. జుమాలో తరచుగా ఈ సూక్తులను పఠింతుము. ఇదే కాక పవిత్ర ఖురాన్ అనేక బోధనలు గలవు.

పవిత్ర ఖురాన్ ఏ బోధన Motto, కేంద్ర బిందువుగా అర్హత లేనిది ? దేనిని చూసినా, గ్రహించినా ఆకర్షించును. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కాలము ظهر الفساد فى البر والبحر (అల్‌రూమ్ : 42) అనగా భూ, జల భాగములో ఉపద్రవము వ్యాపించెనుకు దర్పణంగా యుండెను. ఆ కాలములో లేనిది ఏ పాపము లేకుండెను. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఛాయ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. కనుక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము కూడ వారి కాలమును పోలి వుండును. నేడు కూడ పాపములన్నియు అంతిమ దశకు చేరినట్లు మనము చూచెదము. కావున నేడు మత అవసరము గలదు. అన్ని రకాల ప్రవర్తనల అవసరము గలదు. ప్రపంచ ప్రతి విశిష్టత, ప్రగతి అవసరమే. విశ్వాసము ప్రజల హృదయము నుండి లేచిపోయినట్లే ఉత్తమ ప్రవర్తనలు కూడ లేచిపోయినవి. ప్రపంచ వాస్తవ ప్రగతి కూడ లేదు. నేడు ప్రజలంటున్న ప్రగతి వ్యక్తిగతంగా లేదా ప్రపంచస్థాయిలో గల ఒక ప్రదర్శన మాత్రమే. ఎందుకనగా ప్రజలంటున్న ప్రగతి ప్రపంచ ప్రగతి అనబడదు అది కేవలము స్వార్థపూరితమైనది. ఎందుకనగా ప్రపంచ ఒక భాగము లబ్ధి పొందుతుండగా మరో దానిని బానిసగా మార్చబడుచున్నది. రాజకీయ, ఆదాయ, ఆర్థిక పరంగా ఏదో ఒక రకంగా ఒక భాగము బానిస అగుచున్నది. కావున వారికిది ప్రగతి కానేకాదు. అభివృద్ధి చెందుచున్న వారి స్వార్థములు గలవు. వ్యక్తిగతమునే అభివృద్ధి అంటున్నారు.

ఇటువంటి తరుణంలో ఒక సూక్తిపై దృష్టిసారించి మరో దానిని విస్మరించుట తప్పే. పవిత్ర ఖురాన్ ప్రతి సూక్తిపై దృష్టి సారించవలసియున్నది. పవిత్ర ఖురాన్ మొత్తం మన Mottoనే. మరో Motto అవసరమున్నచో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) అన్నట్లు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అల్లాహ్ మనకు నిర్ణయించెను. అది لا اله الا الله محمد الرسول الله ఇది మొత్తం పవిత్ర ఖురాన్ సారాంశము. నిజమునకు సర్వ బోధనలు, ఉత్తమ ప్రవర్తనలు ఏకత్వముతోనే ముడిపడివున్నవి. దాసుల పరస్పర సంబంధాలు, అల్లాహ్‌తో దాసుని సంబంధము కూడ ఏకత్వమునే సూచించును.

ఈ విధంగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో లీనమై, వారితో కాంతి పొంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు తెలిపిన ఇంకా అనేక విషయములు గలవు. అన్యారాధనను మన నుండి దూరము చేసెను. لا اله الا الله కాంతిని ప్రజలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలామే చూపిరి. ఇదొక్కటే ఇస్లాం సారాంశము. ప్రతి సంపూర్ణ ఏకత్వ ఆరాధకునిలో ఇది లభించుట అనివార్యము. మిగతావన్ని వివరములు. వివిధ వ్యక్తులను బట్టి విభిన్న రీతిలో అవి మారును. ఉ॥ ఒకరికి

తల్లి సేవ చేయుటను, మరొకరికి దైవ మార్గములో ప్రయత్నించుటను, ఇంకొకరికి ప్రాతః:కాల ప్రార్థన చేయుట పెద్ద పుణ్యమని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్బోధించిరి. ప్రతి ఒక్కరికి అతని ప్రాథమిక బలహీనతను దూరము చేయుటకు సూచించిరి తప్ప ఇతర పుణ్యములు చేయవలసిన అవసరం లేదని దీని భావన కాదు.

కావున పవిత్ర ఖురాన్ ఆజ్ఞలన్నియు తమ తమ స్థానములో చాలా ఉత్తమైన, లాభసాటివేనని గుర్తుంచు కొనవలెను. కాని అన్నిటి కంటే గొప్పది لا الہ الا اللہ. కనుక ఇది మూల Motto (వాక్యము), దీనిపై మనము సదా దృష్టి సారించవలసిన అవసరమున్నది. దైవ ఏకత్వము, దాని స్థాపనపై గ్రహించవలసిన అవసరమున్నది. మానవుడు దైవారాధన చేయక పోవడం, అల్లాహ్‌కెదురుగా మరో మానవున్ని సజీవముగా నమ్మకపోవడం లేదా మరొకరిని అల్లాహ్‌కు సమానముగా చేయక పోవడం మాత్రమే దైవ ఏకత్వము కాదు. లోకములోని ప్రతి కార్యమునకు ఏకత్వముతో సంబంధము గలదు. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తను నిద్రించే, ప్రక్షాళనము చేసే సమయమున కూడ దైవ ఏకత్వమును గుర్తుచేసేవారు. మానవునికి ఏదేని ప్రపంచ కార్యముపై నమ్మకమైనప్పుడు అతడు అన్యారాధనకు పాల్పడినట్లే. అల్లాహ్‌పైనే నమ్మకముంచుట ఏకత్వమునకు తప్పని నిబంధన అయినందున తను ఏకత్వ విశ్వాసి అని ప్రకటించుట వృధా అగును. ధార్మిక లేదా ప్రాపంచిక ప్రతి పనిలో అల్లాహ్ వైపే చూచుట ఏకత్వమనబడును. కనుక నీతి వాక్యములన్నియు తమ పరిధిలో గొప్పవే, మంచి Motto లే. కాని సంపూర్ణ ఏకత్వ ఆరాధకుడగుటకు ప్రతి వస్తువు అదృశ్యమై అల్లాహ్ తప్ప మరొకటి కనిపించకూడదు. కావున నిజమైన Motto لا الہ الا اللہ محمد الرسول اللہ. ఇందులో సత్కార్యములన్నియు ఏకమగును. ఏకత్వమును మనము అర్థము చేసుకొనుటకు గల ఇబ్బందులను ఇదే తెలుపును. ఇబ్బందులను దూరము చేయుటకు ఒక ఉదాహరణ కావలెను. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ ఉదాహరణ గలదు. దీనిని హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా کان خلقہ القران అను ఒక వాక్యములో తెలిపిరి. ఈ వాక్యములో ఏకత్వ ఉత్తమ ప్రమాణము ప్రస్తావించబడెను. పవిత్ర ఖురాన్ ఆజ్ఞల ఆచరణాత్మక ఉదాహరణల ప్రమాణము స్థాపించబడెను. ఆజ్ఞల వివరణ కూడ తెలిసిపోయెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అర్థము చేసుకొనిన వాడు అల్లాహ్‌ను అర్థము చేసుకొనెను. అల్లాహ్‌ను అర్థము చేసుకొనిన వాడు సర్వం తెలుసుకొనెను. అన్యారాధనే సర్వ అశ్రద్ధ, పాపములకు మూలము.

దైవ ఏకత్వముపై స్థిపరడిన వ్యక్తికి గొప్ప ప్రవర్తనలు, విద్య, జ్ఞానము, నాగరికత, రాజకీయము మొ॥ ఇతర పనులలో నైపుణ్యము కలుగును. ఎందుకనగా అల్లాహ్ కాంతి సర్వరోగ నివారణకు ఒక ఔషధము. కావున అల్లాహ్ స్వయాన నిర్ణయించిన మన Motto لا الہ الا اللہ. మిగతావన్ని ఉపదేశముగా ఉపయోగపడే వివరములు. ఈ కాలములో దజ్జాల్ తన పూర్తి శక్తులతో ప్రపంచములో ప్రత్యక్షమయ్యెను. ప్రపంచమునకు ధర్మముపై ప్రాధాన్యతనిచ్చుట దాని లక్ష్యము. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యనిచ్చెదమని మనము నినదించుట మన కర్తవ్యము. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ నిబంధనలలో ఈ వాక్యమును చేర్చిరి. మనము ధర్మ బోధనను ఆచరించుట దీని భావము. ప్రతి వ్యతిరేకి విమర్శపై ఇస్లాం అందమైన రూపమును చూపెదము. ఇదంతా لا الہ الا اللہ محمد الرسول اللہ ను స్థాపించుట వారమగుటకే.

ఈ లక్ష్యమును చేరుటకే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరితిమి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ ఒక సువార్తవాణిలో ఇట్లనెను.

خذوا التوحيد التوحيد يابناء الفارس. అనగా ఓ పారసీయ కుమారులారా ఏకత్వమును గట్టిగా పట్టుకొనుము. అబ్నాయె ఫారిస్ అనగా వారి సంతానమే గాక సంస్థ మొత్తం ఆధ్యాత్మికంగా అబ్నాయె ఫారిస్ అనబడును. ఈ ఆజ్ఞ మొత్తం సంస్థ కొరకు గలదు. ఆపదలో మానవుడు ఒక ప్రత్యేక వస్తువును పట్టుకొనుట సాధారణమే. ఆపద సమయములలో మీరు ఏకత్వమును పట్టుకొనుము. అందులో అన్ని వున్నవి. لا الہ الا اللہ Motto ను సదా గుర్తుంచుకొనుట మన సంస్థ కర్తవ్యము. నేడు అన్యారాధనతో పాటు నాస్తికము కూడ వేగముగా వ్యాపించుచున్నది. నాస్తికము అన్యారాధనలోని ఒక రకము. మనము తమను తాము ఒక నినాదమునకు పరిమితం చేసుకొని ఇహ, పరలోకమును చక్కదిద్దుకోలేము. మానవ సేవతో తృప్తి చెంది మన నమాజులను, ప్రార్థనలను విస్మరించలేము. ఇటుల చేయు, అను వానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఎలాంటి సంబంధము లేదు. ధార్మిక, ప్రాపంచిక సర్వ బహుమానములను పొందువారమగుటకు మన నిజమైన లక్ష్యము, ఉద్దేశమును గుర్తుంచుకొను అవసరము గలదు. దీని వాస్తవమును అర్థము చేసుకునే అనుగ్రహము అల్లాహ్ మనందరికి ప్రసాదించుగాక! **(అమీన్)**

*Telugu Desk,*
*Nazarat Nashr-o-Ishat Qadian*
*Ahmadiyya Mohalla,*
*Po: Qadian, Dist: Gurdaspur,*
*Pin: 143 516, Punjab*